జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967


రంగారెడ్డి | ఆదివారం 13 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 73 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

# ముందస్తు బుకింగ్

- వినాయక నిమజ్జనానికి ఆర్టీఏ వాహనాల సేకరణ
- భారీ ట్రేలర్లు, లారీలు, మినీ వాహనాలు సిద్ధం
- 14 ప్రాంతాల నుంచి వాహనాల పంపిణీ
- భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నుంచి కూపన్లు



హైదరాబాద్: వినాయక నిమజ్జనోత్సవానికి కావలసిన వాహనాలను ముందస్తుగా బుక్ చేసుకునేందుకు ఆర్టీఏ సదుపాయం కల్పించింది. మండపాల డిమాండ్ మేరకు వాహనాలను అందజేసేందుకు చర్యలు చేపట్టింది. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నుంచి తమకు చేరే కూపన్‌లకు అనుగుణంగా వాహనాలను అందజేయనున్నట్లు హైదరాబాద్ జేటీసీ డాక్టర్ కె.వెంకటరమణ తెలిపారు. క్యూర్ పరిధిలో 14 చోట్ల వాహనాలను సేకరించి మండపాల నిర్వాహకులకు అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. భారీ ట్రేలర్లు మొదలుకొని టస్కర్లు, లారీలు, డీసీఎంలు, టాటా ఏస్‌లు వంటి వివిధ రకాల వాహనాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం ప్రాంతీయ రవాణా అధికారులు, మోటారు వాహన తనిఖీ ఇన్‌స్పెక్టర్‌లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గతేడాది కంటే ఈ సారి వాహనాలకు ఎక్కువ డిమాండ్ ఉండే అవకాశం ఉన్నట్లు అంచనా. మండపాల నిర్వాహకులు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధుల నుంచి ముందస్తుగా కూపన్లు తీసుకొని తమను సంప్రదించాలని జేటీసీ తెలిపారు. ఖైరతాబాద్, అంబర్‌పేట్ జీహెచ్‌ఎంసీ గ్రౌండ్స్, తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయం, కాటేదాన్ ఫ్లై ఓవర్, గచ్చిబౌలీ జీఎంసీ బాలయోగి స్టేడియం, నాగోల్ డ్రైవింగ్ ట్రాక్, కర్మన్‌ఘాట్ మందమల్లమ్మ ఫంక్షన్ హాల్, మన్నెగూడ ఆర్టీఏ కార్యాలయం, మేడ్చల్ రవాణా కార్యాలయం, మియాపూర్ క్రాస్‌రోడ్స్, పటాన్‌చెరు, తదితర 14 చోట్ల వాహనాలను అందజేయనున్నారు.

# "క్యూర్-2026" బిల్లు.. చరిత్రలో నిలిచిపోతుంది.!



- బిల్లులోని అంశాలన్నీ పకడ్బందీగా అమలయ్యేలా చూడాలి...ఎమ్మెల్యే మల్‌రెడ్డి
- రాష్ట్ర అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం
- హైదరాబాద్‌కు శాపంగా గత ప్రభుత్వ పదేళ్ల పాలన...
- డల్లాస్, లండన్ అంటూ అరచేతిలో వైకుంఠం.!


# చేవెళ్ల కాంగ్రెస్‌కు కొత్త సారథులు



- 3 మున్సిపాలిటీలు.. 5మండలాలకు కొత్త అధ్యక్షులు
- పార్టీ బలోపేతమే లక్ష్యంగా.. పనిచేయాలి
- నియామక పత్రాలు అందజేసిన చల్లా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య

# సర్కార్ భూమికి కాపలా కాస్తున్న గురునానక్ కళాశాల..?

- అధికారులకు పని తప్పిస్తున్న గురునానక్ యాజమాన్యం.!
- సర్కార్ భూమి అని గుర్తించిన ఆగని అక్రమ నిర్మాణాలు...
- అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దాంగా సర్కార్ భూమి కబ్జాలు.?
- ఓయూ జేఏసీ నాయకుడు జోగు నరేందర్



గురునానక్ కళాశాల యాజమాన్యం సర్కార్ భూమిని ఆక్రమించిందనే ఆరోపణలు ప్రజలలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సుమారు ఐదెకరాల సర్కార్ భూమి ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు వెలువెత్తాయి. గతంలో రెవెన్యూ అధికారిని అప్పటి ఆర్ఐ పుష్పలత, పోలీస్ సిబ్బందితో కలిసి, గురునానక్ కళాశాల ఆవరణలో సర్కారు భూమి కబ్జాకు గురైనట్లు గుర్తించి సూచిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును మరుసటి రోజే కనిపించకుండా పోవడంతో పలు అనుమానాలకు దారితీసింది.

# పంచాయతీల ఖాతాల్లోకే నిధులు!

- సర్కారు నిర్ణయంపై సర్పంచ్‌ల హర్షం
- మంత్రి సీతక్కను సన్మానించిన జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షురాలు మాధవి రామ్‌రెడ్డి



# "క్యూర్-2026" బిల్లు.. చరిత్రలో నిలిచిపోతుంది.!

బిల్లులోని అంశాలన్నీ పకడ్బందీగా అమలయ్యేలా చూడాలి...ఎమ్మెల్యే మల్‌రెడ్డి
రాష్ట్ర అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం
హైదరాబాద్‌కు శాపంగా గత ప్రభుత్వ పదేళ్ల పాలన...
డల్లాస్, లండన్ అంటూ అరచేతిలో వైకుంఠం.!
రాష్ట్ర జనాభాలో సగం హైదరాబాద్ రంగారెడ్డిలోనే..
సమన్వయ కమిటీ నెలరోజులకోసారి పర్యవేక్షించాల్సిన అవసరముంది...
ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి...
క్యూర్ బిల్లుపై శాసనసభావేదికగా చర్చలో మాట్లాడిన ఎమ్మెల్యే...

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి:**బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో హైదరాబాద్‌ను లండన్ , డల్లాస్ చేస్తామని అరచేతిలో వైకుంఠం చూపించారని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ నగరం కోసం డెబ్బైఏళ్లలో ఎవరూ ఆలోచించని రీతిలో... ఎంతో దూరదృష్టితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్యూర్ బిల్లు తెచ్చారని ఆయన చెప్పారు. కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లుపై శాసనసభలో జరిగిన చర్చలో భాగంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడారు.

ఇప్పటికే పదిరెట్ల జనాభా పెరిగింది...

డెబ్బై ఏళ్ల క్రితం హైదరాబాద్ నగరం కోసం చట్టం చేసిన నాటికి, ఇప్పటికే పదిరెట్ల జనాభా పెరిగిందని.... తెలంగాణ జనాభాలో సగం మంది హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే నివాసం ఉంటున్నారని ఆయన చెప్పారు. మారిన పరిస్థితులకనుగుణంగా ప్రజలకు సమగ్ర పరిపాలన అందించే లక్ష్యంతో సీఎం రేవంత్ తెచ్చిన ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేస్తే... నగర చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. నగరం నలువైపులా విస్తరిస్తున్న తరుణంలో జీహెచ్ఎంసీని మూడు మున్సిపల్ కార్పొరేషన్లుగా ప్రభుత్వం ఏర్పాటు చేయటం గొప్పనిర్ణయంగా మల్‌రెడ్డి పేర్కొన్నారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ నాయకులు మాటలు చెప్పటానికే సరిపోయిందని... వారిలాగా కాకుండా తీసుకున్న ప్రతీనిర్ణయాన్ని పకడ్బందీగా అమలుచేయాల్సిన అవసరముందన్నారు.

ప్రతీనెలా సమన్వయకమిటీ పర్యవేక్షించాలి....

జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, హైడ్రాలు సమన్వయంతో పనిచేస్తేనే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉండదన్న మల్‌రెడ్డి... బిల్లులో పేర్కొన్నట్టుగా మూడ్నెళ్లకోసారి కాకుండా



ప్రతీనెలా సమన్వయకమిటీ పర్యవేక్షిస్తే ఉత్తమమని సూచించారు. నిర్దేశించుకున్న సమన్వయంలోగా పనులు పూర్తయ్యేలా అధికారయంత్రాంగాన్ని నడిపించాలని చెప్పారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు ఈ బిల్లులోని అంశాన్నీ పూర్తిస్థాయిలో అమలైతే నగరవాసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉంటారని ఎమ్మెల్యే రంగారెడ్డి చెప్పారు.

# సర్కార్ భూమికి కాపలా కాస్తున్న గురునానక్ కళాశాల..?

అధికారులకు పని తప్పిస్తున్న గురునానక్ యాజమాన్యం.!
సర్కార్ భూమి అని గుర్తించిన ఆగని అక్రమ నిర్మాణాలు...
అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దాంగా సర్కార్ భూమి కబ్జాలు.?
ఓయూ జేఏసీ నాయకుడు జోగు నరేందర్

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి:** గురునానక్ కళాశాల యాజమాన్యం సర్కార్ భూమిని ఆక్రమించిందనే ఆరోపణలు ప్రజలలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సుమారు ఐదెకరాల సర్కార్ భూమి ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు వెలువెత్తాయి. గతంలో రెవెన్యూ అధికారిని అప్పటి ఆర్ఐ పుష్పలత, పోలీస్ సిబ్బందితో కలిసి, గురునానక్ కళాశాల ఆవరణలో సర్కారు భూమి కబ్జాకు గురైనట్లు గుర్తించి సూచిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును మరుసటి రోజే



కనిపించకుండా పోవడంతో పలు అనుమానాలకు దారితీసింది.
సర్కార్ భూమి అని గుర్తించిన ఆగని అక్రమ నిర్మాణాలు...

వరుస సర్కార్ రావడంతో గతంలో గుర్తించిన సర్కారు భూమిలో కళాశాల యాజమాన్యం నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆరోపణలు రావడంతో, ఓయూ జేఏసీ నాయకుడు జోగు నరేందర్ అభ్యంతరం వ్యక్తం చేసి, పనులను అడ్డుకున్నారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు మాయమైన ఘటనపై, అలాగే సర్కార్ భూమిలో తిరిగి నిర్మాణాలు చేపట్టడం పై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సర్కార్ భూమిని పరిరక్షించడంతో పాటు ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని, జోగు నరేందర్ సర్కార్ ను డిమాండ్ చేశారు.

# రాజ్ జితేందర్ నాథ్ ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమం

విజయ విహార్ ఎన్‌క్లేవ్‌లో పచ్చదనం పెంపునకు శ్రీకారం

**అల్వాల్, సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ 190 తుర్కపల్లిలోని విజయ విహార్ ఎన్‌క్లేవ్‌లో శనివారం మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్, రాజ్ జితేందర్ నాథ్ ఆధ్వర్యంలో, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్ డబ్ల్యూ ఏ), కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో కార్యక్రమం జరిగింది.పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడంతో పాటు కాలనీ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. మొక్కల పెంపకంతో కాలనీలో పచ్చదనం



పెరగడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో (ఆర్ డబ్ల్యూ ఏ),సభ్యులు నరేష్ రెడ్డి, రవీందర్, ప్రసాద్, నాగరాజు, నవనీత్, చెంచకేశ్వర్లు, కృష్ణారావు, భరత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డూ రెడ్డి, ఆనంద్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సంపత్ యాదవ్, శ్రీనివాస్, అలోక్ రెడ్డి, సాయి కిరణ్, సందీప్, వెంకటేష్, రఘు, దేవా తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.కాలనీ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తామని, భవిష్యత్తులో మరిన్ని పర్యావరణహిత కార్యక్రమాలను చేపడతామని నిర్వాహకులు తెలిపారు.

# ఎస్ఐఆర్ రెండో దశపై కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** సెప్టెంబర్ 12 : వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాదవ్ దారాసింగ్ అధ్యక్షతన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ రెండో దశ కార్యక్రమంపై ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అనుమానాస్పద ఓటర్లుగా గుర్తించి,విశ్లేషణకు సంబంధించిన నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా సంబంధిత అధికారుల ఎదుట హాజరై తమ చిరునామాకు సంబంధించిన పన్నెండు రకాల ఆధారాల్లో ఏవైనా రెండు ఆధారాలను సమర్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు సూచించారు.అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సమావేశంలో పేర్కొన్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ,నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ రెండో దశ కార్యక్రమాన్ని విజయవంతం చేసి,అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సమావేశని నిర్వహించారు.





# మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కాలే యాదయ్య
చంద్రారెడ్డి నగర్ టీచర్స్ కాలనీ లో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చేవెళ్ల, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** మున్సిపల్ వార్డుల పరిధిలోని కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా చేవెళ్ల పట్టణంలోని 13వ వార్డు పరిధిలోని చంద్రారెడ్డినగర్, టీచర్స్ కాలనీల్లో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాముగౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణంతో ఆయా కాలనీల్లో రాకపోకల సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ వార్డుల పరిధిలో అవసరమైన చోట మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు జనార్దన్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింలు, ధవల్గారి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, పరిన్ ఖదీర్ పాషా, చాన్ పాషా, లావణ్య శంకర్, మైనార్టీ నాయకుడు అబ్దుల్ గని, మాజీ ఎంపిటిసి ఎల్లన్న, పలుగుట్ట అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మద్దెల చింటూ, రామ్ రెడ్డి, బుర్ల మహేష్, రాఘవ్ గౌడ్, యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి
15వ వార్డు, దామరగిద్దలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





**చేవెళ్ల, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు, దామర గిద్ద వార్డుల్లో శనివారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. 15వ వార్డులో మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. వార్డు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని శైలజ తెలిపారు. దామరగిద్ద వార్డులో స్థానిక కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తాతో కలిసి చైర్‌పర్సన్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు మంగలి కళ్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, కృష్ణ నాయక్, గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు బండారి సువర్ణ, వెంకట్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బండారి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పడాల ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, కో ఆప్షన్ సభ్యులు చాన్ పాషా, నాయకులు, పవన్ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# వాలీబాల్‌లో శివారెడ్డిపేట గురుకుల విద్యార్థుల జోరు!





**వికారాబాద్. సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి )** జోనల్ స్థాయిలో ద్వితీయ స్థానం.. జిల్లా స్థాయికి ముగ్గురు ఎంపిక వికారాబాద్: శివారెడ్డిపేట్ గురుకుల పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో తమ ప్రతిభను చాటుకున్నారు. వికారాబాద్ జోనల్ స్థాయి అండర్--17 బాలుర వాలీబాల్ టోర్నమెంట్‌లో అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఆటలో ప్రతి మ్యాచ్‌లోనూ ఉత్సాహంగా పోరాడిన విద్యార్థులు ప్రత్యర్థి జట్లకు గట్టి పోటీ ఇచ్చి సత్తా చాటారు. జోనల్ స్థాయిలో రాణించిన శివారెడ్డిపెట్ గురుకుల పాఠశాల జట్టుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఎస్. వినోద్ (9వ తరగతి), అభిరామ్ (1వ ఎంపీసీ), అరవింద్ (1వ ఎంపీసీ) లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు. జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి శివారెడ్డిపేట్ గురుకుల పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు విద్యలోనూ రాణిస్తున్న విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఉప్పల్ లో 32 కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మొత్తం 32 కుటుంబాలకు 18,64,400 విలువ గల ఫండ్ రిలీజ్**

**చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్, సెప్టెంబర్12, ప్రజాజ్యోతి:** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు విడుదలయ్యాయి. వివిధ డివిజన్లకు చెందిన మొత్తం 32 పేద, మధ్య తరగతి కుటుంబాలకు రూ.18,64,400 విలువ గల చెక్కులను శుక్రవారం మందుముల పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భం గా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్యం చేయించుకునే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని కుటుంబాలకు సీ ఎం ఆర్ ఎఫ్ ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు, కాగా, కష్ట కాలంలో తమకి అండగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి కి, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,
సీ ఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.లబ్ధిదారుల వివరాలు.

బొజ్జ సంతోష్ కుమార్
మీర్ పేట్ కైలాసగిరి హెచ్ బి కాలని
47,500
లక్కాకుల స్వప్న
న్యూ రామ్ నగర్ కాలని ఉప్పల్60,000
ముత్తయ్య న్యూ విజయపురి కాలనీ ఉప్పల్
60,000
నర్సన్ పద్మారాణి కురుమ నగర్,ఉప్పల్
46,000
చింతల యాదగిరి
బాలాజీ నగర్ రామంతపూర్
60,000
గౌస్,బాలాజీ నగర్ రామంతపూర్
60,000
బోయిని సాయి చిలకనగర్ ఉప్పల్
60,000
పిన్నింటి బాలమణి కుమ్మరి బస్తి,ఉప్పల్
35,000
ఎండి అక్రమ్ హుస్సేన్
భరత్ నగర్ ఉప్పల్
60,000
జీవన్ కుమార్ చుక్క
గాంధీనగర్ ఉప్పల్
12,000
కేసారం శ్రీనివాస్ కుషాయిగూడ ఉప్పల్
60,000
కంచి బొట్ల నాగసుధ
మారుతి నగర్,కాప్రా
60,000
తేజస్వి శాఖ
భరత్ నగర్, ఉప్పల్
37,000
సల్ల వికాస్
చిల్కానగర్,ఉప్పల్
18,000
మారుబుట్ల వెంకటరమణ
జై జవాన్ కాలనీ కాప్రా
42,500
కోట ధనరాజ్
రాఘవేంద్ర నగర్ ఉప్పల్
1.22.400
దర్పనేని బ్రహ్మ ప్రకాష్ ఆకుల నారాయణ కాలనీ సైనికపురి
1.40.000
జెట్టా మౌనిక వాసవి నగర్ రామంతపూర్
60,000
వట్టే రాజప్రసాద్ రెడ్డి
బాపునగర్,అంబర్పేట్
60,000
బాయికడి మమత
గాంధీనగర్ కాప్రా
25,000
చిరాకుల్లా సురేష్ గౌడ్
వెంకట్ రెడ్డి నగర్ రామంతపూర్
60,000
మెతుకుపల్లి కొండల్ రెడ్డి
చేగుంట మెదక్
15,000
చింతల నవీన్ కుమార్
వెంకట్ రెడ్డి నగర్ రామంతపూర్
60,000
మహమ్మద్ రషీద్ ఖాన్
అన్నపూర్ణ కాలనీ ఉప్పల్
60,000
సిహెచ్ మాధవి బాలాజీ నగర్ రామంతపూర్
47,500
మహమ్మద్ అబ్దుల్ సమీర్
రవీంద్ర నగర్ హబ్సిగూడ
29,000
మారం సుగుణమ్మ
బీరప్ప గడ్డ ఉప్పల్
47,500
కుంట్ల ఆది రెడ్డి విజయపురి కాలనీ ఉప్పల్
1.80.000
గజ్వేల్లి రాంరెడ్డి
కిష్టారెడ్డి కాలనీ ఉప్పల్
60,000
దోమ అరుణ గణేష్ నగర్ ఉప్పల్
60,000
శ్రీకాంత్ పి,శాంతినగర్ ఉప్పల్
60,000
పి మహేశ్వరావు,కాప్రా ఉప్పల్
60,000

ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# లెనిన్ నగర్‌లో రూ.54 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

**కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్: రోడా మేస్త్రి నగర్ నగర్ డివిజన్ పరిధిలోని లెనిన్ నగర్‌లో రూ.54 లక్షలతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ప్రజల మౌలిక అవసరాలను పట్టించుకోకపోవడంతో పాటు, సరైన మౌలిక వసతులు కల్పించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల మౌలిక అవసరాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గవ్యాప్తంగా సుమారు రూ.50 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేపట్టినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తున్నాయని అన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయడంలో సహకరించిన జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ పాటు స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, రషీద్ బెగ్, డివిజన్ అధ్యక్షులు మధుసూదన్ మరియు రాజి రెడ్డి, రవీందర్ రెడ్డి, రామ్ నర్సయ్య, సలీం, సాయిలు,రజాక్, నాగరాజ, రవి చారి, ఆది నారాయణ, ఉప్పల రవి, వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి దుండిగల్ సర్కిల్ బౌరంపేట్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి )** బౌరంపేట పెద్ద చెరువు దగ్గర ముమ్మరంగ సాగుతున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన దుండిగల్ సర్కిల్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ పీసరి కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఏ శ్రీనివాస్ యాదవ్, డి ఈ పాపమ్మ, ఏఈ సురేందర్ నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆదేశాల మేరకు దుండిగల్ సర్కిల్ లోని బౌరంపేట పెద్ద చెరువు, దుండిగల్ పెద్ద చెరువు, గాగిలాపూర్ కోతినారి చెరువు, డిపోచంపల్లి కుడిగుంట చెరువు, శంబిపూర్ షాకిన్ చెరువు వద్ద నిమజ్జనానికి సంబంధించి అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. కాంతివంతమైన వెలుతురుతో భారీ స్థాయిలో ఫోకస్ లైటింగ్, బారికేడ్లు,గుంతల రోడ్లు, ఏర్పాటు చేయడం జరిగింది తాగునీరు,బయో టయిలెట్లు త్వరలో ఏర్పాటు చేయనున్నారు.దుండిగల్ పెద్ద చెరువు దగ్గర వినాయకుని ఊరేగింపు తెచ్చిన వాహనాలు చెరువు కట్ట చివరన నాగులూర్ రోడ్డులో యూ మలుపు తీసుకోవడానికి భద్రత కోసం కర్రలతో బారికేడ్లు ఏర్పాటు చేస్తే దుండగులు కర్రలు మొత్తం దొంగిలించడం జరిగింది . వాడు ఎవడైనా సరే ఇలాంటి చర్యలు చేయడం సిగ్గుచేటు కనీస బాధ్యత లేని సమాజం కన్వీనర్ పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దయచేసి హిందూ బంధువులు శ్రీ మహాగణాధిపతి నవరాత్రులు పూజలలో భక్తిశ్రద్ధలతో పాల్గొంటాం మనమే నిర్వహిస్తాం దానితోపాటు ముఖ్యంగా భక్తులందరూ మరియు యువత బాధ్యతతో వ్యవహరిద్దాం,ప్రపంచంలో అన్నింటికన్నా సనాతన హైందవ ధర్మం ఎంతో గొప్పది. ప్రకృతితో పెనవేసుకున్న సనాతన సంస్కృతి సంప్రదాయం కోట్ల మందికి జీవనోపాధి కల్పిస్తూ కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. అందులో భాగంగా దూరం ఉండాల్సినవి ప్రధానంగా ప్లాస్టిక్, మత్తు పదార్థాలు మత్తు పానీయాలు, ఇరుగుపొరుగు వారికి డీజే సౌండ్ పై విషయంలో ఎవరికి అసౌకర్యం కలగకుండా, చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ. మరియు స్థానిక మున్సిపల్ అధికారులతో, పోలీసు అధికారులతో విద్యుత్ అధికారులతో సంయమనంతో పరస్పరశీ సహకరించుకుంటూ పని చేద్దాం మనకు కావాల్సిన ఏర్పాట్లు చేయించుకుందాం సనాతన హైందవ ధర్మాన్ని కాపాడుకుందాం జైహింద్ జైశ్రీరామ్ జై బోలో గణేష్ మహారాజ్ కి జై



# మొరంగపల్లి గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ ఏ. చంద్రప్రియ.





**మోమిన్ పేట సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ కుమార్తె డాక్టర్ ఏ. చంద్రప్రియ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మంగళికుంట్ల సరళమ్మ కుటుంబాన్ని, ముస్తాక్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న బెల్లన్నగారి భూపతిరెడ్డి కుటుంబాన్ని, పట్లోళ్ల నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పిస్తూ, అవసరమైన సమయంలో అండగా ఉంటామని డాక్టర్ ఏ. చంద్రప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ రెడ్డి, బుధారపు బుచ్చిరెడ్డి, పులి గరి వెంకటయ్య పట్లొళ్ళ కృష్ణారెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి

**మోమిన్ పెట్. సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి )** పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ధనసిరి అనసూయ ( సీతక్క) గారికి వినతి పత్రం ఇచ్చిన రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రతినిధులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ పాల్గొన్నారు : మంత్రి సీతక్క గారికి సన్మానం చేసిన రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భూమన్న యాదవ్ గారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి గారు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రదీప్ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ గారు రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రతినిధులు మరియు సర్పంచులు పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్‌లో 315 కేసుల పరిష్కారం




**పరిగి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** పరిగి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జి, లోక్ అదాలత్ కమిటీ చైర్‌పర్సన్ నాగుల శిల్పా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల కేసులను ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో పరిష్కరించారు. కార్యక్రమంలో క్రిమినల్ రాజీ కేసులు 51, సీసీ కేసులు 64, మద్యం సేవించి వాహనం నడిపిన కేసులు 197, సివిల్ కేసు 1, ఎన్ఐ చట్టం కింద 2 కేసులు కలిపి మొత్తం 315 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. భక్తకుమార్, ప్రధాన కార్యదర్శి ఈ. రాజేందర్ గౌడ్, ఏజీపీ బలముకుందం, న్యాయవాదులు ఎన్. శ్రీనివాస్ యాదవ్, వెంకట్రాములు, దామోదర్‌రెడ్డి, ఇబ్రహీం ఖాన్, రాము యాదవ్, గౌస్, శ్రీశైలం, ఎం. శ్రీనివాస్, డీఎల్ఎస్ మోహన్‌తో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# వైఎం తాండలో విద్యుత్ సమస్యకు చెక్

**సర్పంచ్ గోవింద్ నాయక్**

**నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్నకు,విద్యుత్ ఏడికి ప్రత్యేక అభినందనలు**



కొత్తూరు సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) కొత్తూరు మండలంలోని వైఎం తాండలో విద్యుత్ సమస్య వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భంగా వెంటనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న స్పందించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి సమస్యను నేటితో పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకరన్నతోనే అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని ఆయన అన్నారు.సమస్యల పరిష్కారంలో ముందుంటున్న సర్పంచ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలి

రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా అదనపు జడ్జి అపర్ణదేవి

జాతీయ లోక్ అదాలత్ లో 3,256 కేసుల పరిష్కారం.



**రాజేంద్రనగర్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ పడదగిన సివిల్ మరియు క్రిమినల్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలని రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా అదనపు జడ్జి అపర్ణదేవి తెలియజేసారు. ఈ నెల 7 నుండి 12 వరకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ కోర్టు భవనముల సముదాయం లో నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 3,256 కేసులను పరిష్కరించారు, వాటిలో రాజీ పడిన కేసులు 174, అడ్మిషన్ కేసులు 643, విద్యుత్ చౌర్యం కేసులు 45, సైబర్ క్రైమ్ 21 కేసులు ,డ్రేంకన్ డ్రైవ్ 2,331 కేసులు, ఇ-పెట్టి కేసులు 42 పరిష్కరించారు, ఈ కార్యక్రమంలో జడ్జిలు సుచరిత, స్వప్న, నర్మద, నరేష్, ఉదయ్ నాయక్, రత్నకుమారి, వేణుగోపాల్ రెడ్డి, ఏపిపిలు సుజన, సంగీత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, కార్యదర్శి నరసింహ చారి, లోక్ అదాలత్ సభ్యులు, శ్రీధర్ రెడ్డి, సుజాత, అనిల్ చారి, తులసిరామ్ నాయక్, రజనీకాంత్ గౌడ్, సోమశేఖర్, ఉష, ప్రవిణ్, సునీత, అస్మ, కోర్టు సిబ్బంది డేవిడ్ రాజ్, మహేందర్, నరేష్ గౌడ్ మరియు న్యాయవాదులు ఇతరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతే మన ప్రకృతికి శ్రీరామరక్ష

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి: కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్



**అబ్దుల్లాపూర్ మెట్టు, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా లార్డ్స్ మారుతి స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ పాల్గొన్నారు. మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి వనరులు కలుషితమై జలచరాలకు హాని కలుగుతుందని తెలిపారు. మట్టి గణపతి విగ్రహాలు సహజసిద్ధమైనవని, నిమజ్జనం అనంతరం మట్టిలో సులభంగా కలిసిపోయి పర్యావరణానికి మేలు చేస్తాయని పేర్కొన్నారు. వినాయక చవితి భక్తితో పాటు ప్రకృతి పరిరక్షణకు కూడా ప్రతీకగా నిలవాలని, ప్రతి కుటుంబం మట్టి గణపతిని పూజించి పర్యావరణ హితమైన పండుగను జరుపుకోవాలని కోరారు. ప్రకృతిని కాపాడితే.. ప్రకృతి మనల్ని కాపాడుతుందని ఆమె అన్నారు.

# సీడ్ గణపతికి సీపీ రమేష్ అభినందన

సైబరాబాద్ సీపీ ఎం.రమేష్‌కు సీడ్ గణపతి అందజేసిన చిర్రా రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చిర్రా రవీందర్ యాదవ్ చేపట్టిన వినూత్న కార్యక్రమానికి పలువురు నుంచి ప్రశంసలు అభిస్తున్నాయి. ఇందులో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేష్‌ను కలిసి పర్యావరణహితంగా రూపొందించిన సీడ్ గణపతి విగ్రహాన్ని ఆయనకు అందజేశారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా రూపొందించిన ఈ సీడ్ గణపతి విగ్రహాల్లో విత్తనాలను పొందుపరిచారు. గణపతి నిమజ్జనం అనంతరం విగ్రహంలోని విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా ఎదిగేలా వీటిని తయారు చేశారు. తద్వారా భక్తితో వినాయకుడిని పూజించడంతో పాటు ప్రకృతిని పరిరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందిస్తోందని సీపీ కొనియాడారు. ఈ సందర్భంగా సీపీ ఎం. రమేష్ సీడ్ గణపతి కార్యక్రమాన్ని అభినందించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, భక్తితో గణపతిని పూజిద్దాం... బాధ్యతతో ప్రకృతిని కాపాడుదాం అని పిలుపునిచ్చారు. పండుగల సందర్భంగా పర్యావరణానికి హాని కలగకుండా ప్రతి ఒక్కరూ పర్యావరణహిత పద్ధతులను పాటించాలని కోరారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

నాటి యోధుల త్యాగాలతోనే తెలంగాణ విముక్తి : ముత్యాల యాదిరెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలను పురస్కరించుకొని సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం అబ్దుల్లాపూర్‌మెట్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన సాయుధ పోరాటం దేశ చరిత్రలోనే ఒక గొప్ప ప్రజా ఉద్యమమని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం వేలాది మంది రైతులు, కూలీలు, సామాన్య ప్రజలు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని తెలిపారు.రైతాంగ సాయుధ పోరాట యోధులు చేసిన త్యాగాలు, వారి పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ధర్మభిక్షం వంటి మహోన్నత నాయకులు ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని నాటి పోరాట చరిత్రను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పబ్బతి లక్ష్మణ్, మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, కార్యవర్గ సభ్యులు మధు, పెరాల గోపి, వినోద్ నాయక్, కేతరాజు మంజుల, చందన, సాయిలు, ఆవుల యాదగిరి, అన్నపూర్ణ, లక్ష్మి, లింగం, బిక్షపతి, రాములు, లక్ష్మణ్, చీరాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలను అణచివేయడం కాదు... విద్యార్థుల గొంతు వినాలి..

ఏబీవీపీ నాయకులు ఋషికేశ్ గౌడ్..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి )** శంకర్‌పల్లి ఏబీవీపీలో పూర్వ కార్యకర్తగా, విద్యార్థుల సమస్యల కోసం జరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమాలకు నా పూర్తి మద్దతు ఉంటుందని ఏబీవీపీ పూర్వ కార్యకర్త ఋషికేష్ గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడికి ఏబీవీపీ పిలుపునిచ్చిన నేపథ్యంలో శంకర్‌పల్లి పోలీసులు ఏబీవీపీ కార్యకర్తలను ముందస్తుగా నిర్బంధించినట్లు తెలిసి తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే నిర్బంధాలా, విద్యార్థుల సమస్యలు చెబితే అడ్డుకోవడమా, పోలీసు నిర్బంధాలతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరు అన్నారు. అణచివేత ఎంత పెరిగితే ఉద్యమం అంత బలపడుతుందని చెప్పారు. ప్రభుత్వం నిర్బంధాలకు బదులుగా విద్యార్థుల సమస్యలపై స్పందించి, వారి ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. "నిర్బంధాలతో మా గొంతును ఆపలేరని,
విద్యార్థుల న్యాయం కోసం మా పోరాటం ఎల్లప్పుడు కొనసాగుతుందని అన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిహెచ్ఎంసి చర్యలు చేపట్టాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



మైలార్దేవుపల్లి డివిజన్ పత్తికొండ చెరువు వద్ద నిమర్జనం ఏర్పాట్లను జిహెచ్ఎంసి అధికరణతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిహెచ్ఎంసి చర్యలు చేపట్టాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్దేవుపల్లి డివిజన్ పత్తి కుంట చెరువు వద్ద చెరువునున్న వినాయక నిమర్జనం ఏర్పాట్లను శనివారం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించారు. నిమర్జనం సాఫీగా జరిగే విధంగా చెరువు వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాలు, బారిగెట్లు సదుపాయాలను అధికారులు ఎమ్మెల్యేకు అధికారులు వివరించారు. నిమర్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిహెచ్ఎంసి అధికారులు పోలీసులు ఇతర శాఖల అధికారులు సమన్వయతో కలిసి పని చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. నిమర్జనం ఏర్పాట్లు ముఖ్యంగా పారిశుధ్య పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు భారీ సంఖ్యలో విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. కట్టి పోలీస్ బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, పోలీస్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ వైద్య చికిత్సకు రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేత

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చొరవ



**సికింద్రాబాద్,నేడు న్యూస్:** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అన్నానగర్‌కు చెందిన మురళీ కుమారుడు ప్రశాంత్ వైద్య చికిత్స కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 2.50 లక్షల విలువైన ఎల్ఓసీని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం వారి నివాసంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన వైద్యం భారంగా మారకుండా ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అవసరమైన వారికి వైద్య సహాయం అందించేందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రశ్నిస్తే అరెస్టులా?

అసెంబ్లీ ముట్టడికి ముందే ఏబీవీపీ నేతల అరెస్ట్

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్





**చేవెళ్ల, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ అసెంబ్లీ ముట్టడికి పిలుపు నివ్వగా.. కార్యక్రమానికి ముందే ఆ సంఘం నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్, చేవెళ్ల నగర కార్యదర్శి శ్రీకాంత్‌ను శనివారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. ఆందోళనను అడ్డుకునేందుకే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా తమ నాయకులను ముందస్తుగా అరెస్టు చేస్తోందని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం.. వాటిపై ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయడంతోపాటు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో విద్యార్థుల ఉద్యమాన్ని అణచివేయలేరని, హక్కుల సాధన కోసం ఏబీవీపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం



**అల్వాల్, సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వెంకటపురంలోని అంబేద్కర్ సామాజిక భవన్ వద్ద మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చున్నారు. "మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం" అనే సందేశంతో ప్రజల్లో అవగాహన కల్పించారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా అల్వాల్ సర్కిల్-2 పరిధిలో సుమారు 5 వేలకుపైగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ప్రజలు మట్టి విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రేమ్ కుమార్, చరణ్ గిరి, లింగారెడ్డి, అరుణ్, సాజిద్, శేఖర్ గౌడ్, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన సొంటిరెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి )**



మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ, శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ సిబ్బందికి మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులను పూజించి మన ప్రకృతిని, నీటి వనరులను కాపాడుకుందాం ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొని సిబ్బందికి మట్టి వినాయకులను అందజేశారు

# అర్హులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి

ప్రత్యేక ఓటర్ల సవరణలో ఎమ్మార్వో కృష్ణయ్య
స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**చేవెళ్ల, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య సూచించారు. చేవెళ్ల మండలం నాంచేరి గ్రామపంచాయతీ పరిధిలోని ఇంద్రారెడ్డినగర్ పోలింగ్ కేంద్రంలో శనివారం ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాల సవరణ చేపట్టారు. కార్యక్రమాన్ని ఎమ్మార్వో కృష్ణయ్య పరిశీలించారు. అనంతరం ఇంద్ర రెడ్డి నగర్ కాలనీల అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ స్వామిప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్ 12,ప్రజా జ్యోతి :** యెల్లారెడ్డిగూడ సింధూర కాలనీలో శ్రీ సీతారామ స్వామి ప్రతిష్ఠాపన, హోమ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం ఉదయం సింధూర కాలనీలో నిర్వహించిన శ్రీ సీతారామ స్వామి ప్రతిష్ఠాపన, హోమ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ సీతారామ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తుల్లో భక్తి భావాన్ని సమాజం లో ఐక్యతను పెంపొందిస్తున్న సింధూర కాలనీ నివాసులు, నిర్వాహకులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్ లో 5 కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో
చెక్కులు పంపిణీ చేసిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ చొరవతో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా సీఎం రిలీఫ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి.లబ్ధిదారుల వివరాలు.రాగి వెంకట్ రెడ్డి వెంకట్ రెడ్డి నగర్ కాలనీ 1,13,000 జెట్టామౌనిక వాసవి నగర్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్60,000,చిరాకుల్లా సురేష్ గౌడ్ వెంకట్ రెడ్డి నగర్ కాలనీ రామంతపూర్ 60,000,చింతల నవీన్ కుమార్ వెంకట్ రెడ్డి నగర్ కాలనీ రామంతపూర్ 60,000 కష్ట కాలంలో తమకి అండగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి కి, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు నామ్ రాజ్ రెడ్డి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీఎంఆర్ ఎఫ్ లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మట్టితో గణనాథుడు.. పర్యావరణానికి మేలు!

ఐదు వేల పర్యావరణహిత విగ్రహాల పంపిణీ



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి )** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యునైటెడ్ హెల్పింగ్ హ్యాండ్స్ 369 ఆధ్వర్యంలో ఐదు వేల పర్యావరణహిత మట్టి గణేశ విగ్రహాలను పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు ఎస్.ఎల్. రాజేష్, డైరెక్టర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు, పాఠశాలల విద్యార్థులు, స్థానిక ప్రజలకు మట్టి విగ్రహాలను అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్వాల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరరావు, మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు. భక్తితో వినాయక చవితిని నిర్వహిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. 'గ్రీన్ గణేష్--పర్యావరణహిత వినాయక చవితి' సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర

# వినాయక అగమన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి )** ఉమ్మడి ఆల్విన్ కాలనీ పరిలోని ఎల్లమ్మబండ కురుమ సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక అగమన కార్యక్రమంలో కాంగ్రెస్ సినియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పగొన్నారు ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ వినాయక నవరాత్రులు సందర్బంగా నిర్వహించిన కార్యక్రమంలో అగమన ఊరేగింపులో నను ముఖ్య అతిధిగా పిలవడం ఆనందంగా ఉంది అలాగే నవరాత్రులు పండుగ అనందంగా జరుపుకోవాలని అలాగే వినాయక కృప మన అందరిపైన ఉండి సుఖసంతోషాలతో ఆనందంగా వుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంగం కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
పర్యావరణహిత గణేష్ విగ్రహాల పంపిణీ



**ఉప్పల్, సెప్టెంబర్ 12,ప్రజా జ్యోతి :** పర్యావరణ పరిరక్షణతో పాటు సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320- హెచ్ ఆధ్వర్యంలో"ఏకో - ఫ్రెండ్లీ గణేష్ --ఫర్ ఏ గ్రీనర్ టుమారో " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి సైనిక్ పూరి లోని ఆయన నివాసం లో విగ్రహాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం తో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టి గణేష్ విగ్రహాలను వినియోగించడం ద్వారా చెరువులు, నీటి వనరులను పరిరక్షించవచ్చని తెలిపారు.ప్రజల్లో పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు లయన్స్ ఇంటర్నేషనల్ చేపడుతున్న ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు. "ప్రకృతిని కాపాడుతూ బప్పాను స్వాగతిద్దాం -పచ్చని భవిష్యత్తుకు చిన్న అడుగు వేద్దాం"అనే సందేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమ ప్రోగ్రామ్ అడ్వైజర్గా లయన్. కొత్త రామారావు, ఎంజేఫ్ , కుశాయిగూడ లయన్స్ ట్రస్ట్ హాస్పిటల్ చైర్మన్, ప్రోగ్రామ్ కన్వీనర్గా లయన్,కొత్తపల్లి రాంబాబు, పీఎంజేఫ్ ,డిస్ట్రిక్ట్ సెక్రటరీ -గ్లోబల్ కాజెస్, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320- హెచ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాసం మహిపాల్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డుతో సంక్షేమం సులభం

అర్హులందరికీ పథకాల ఫలాలు అందాలి
సర్పంచ్ గోటూరి రామచంద్రయ్యగౌడ్
రావులపల్లి లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**చేవెళ్ల, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చూడాలని రావులపల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్యగౌడ్ అన్నారు. చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామంలో శుక్రవారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు మరింత సులభంగా అందుతాయని తెలిపారు. అర్హులంతా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనూష అంజన్కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, వార్డు సభ్యులు మల్లేశ్వరి హనుమంత్గౌడ్, జ్యోతి వెంకటేష్, జైపాల్రెడ్డి, కుమ్మరి గోపాల్, ఎం.రమేష్, ఎస్ నర్సింలు, జి.కుమార్, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, యువకులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# చింతల్‌లో ఘనంగా గణేష్ ఆగమన్.. ముఖ్య అతిథిగా నర్సారెడ్డి భూపతిరెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి )** మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మరియు వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన చింతల్ గణేష్ ఆగమన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖాజా భాయ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య, రంగారెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలీల్ ఖాన్, గణేష్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ, దుండిగల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, పద్మనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాజేందర్ రెడ్డి, నిజాంపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటపాటి మురళి, బండారి లేఔట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసు వరగాని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గడ్డమీది భరత్ గౌడ్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొట్ల విజయ్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి అరుణ్ రెడ్డి, బత్తుల చిరంజీవి మరియు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విత్తన గణపతితో పచ్చని భవిష్యత్

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
సీఐ కట్టా నరేందర్‌రెడ్డి




**చేవెళ్ల, సెప్టెంబర్12(ప్రజా జ్యోతి):** పర్యావరణ పరిరక్షణకు విత్తన గణపతి విగ్రహాలు ఎంతో ఉపయోగకరమని చేవెళ్ల సీఐ కట్టా నరేందర్ రెడ్డి అన్నారు. మట్టి, విత్తన గణపతులను ప్రోత్సహించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చన్నారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్‌కుమార్ తీసుకొచ్చిన విత్తన గణపతిని హరితసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ పృథ్వీరాజ్ శనివారం సీఐ నరేందర్‌రెడ్డి, ఎస్ఐ కోటేశ్వర్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వినాయక చవితికి పర్యావరణహితమైన మట్టి, విత్తన గణపతులను ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనం అనంతరం విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా మారడం ద్వారా పచ్చదనం పెంపొందుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల కార్యదర్శి రాంప్రసాద్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రవి కుమార్, ఈర్లపల్లి మాజీ ఉప సర్పంచ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై ఉప్పల్ పోలీసుల దాడి

8 మంది అరెస్ట్.. రూ.15,100 నగదు, 120 పేకముక్కలు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం



**ఉప్పల్, సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి :** ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధి లోని పాత రామంతాపూర్ ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై ఉప్పల్ పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి నగదు మొబైల్ ఫోన్లు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు. సెప్టెంబర్ 11, 2026న రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో పాత రామంతా పూర్ ప్రాంతంలో ఓ ఇంట్లో పేకాట జరుగుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన అధికారులు, రామంతాపూర్ ఏరియా పెట్రోలింగ్ సిబ్బంది, మొబైల్-1 సిబ్బంది, బ్లూకోల్ట్స్ సిబ్బందితో కలిసి సమాచారం అందిన ప్రాంతానికి చేరుకుని దాడి నిర్వహించాము. ఈ సందర్భంగా జెల్లారపు వెంకటప్పా రావు ఇంట్లో కొందరు వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనంచేసుకున్నా ము అదుపులోకి తీసుకున్న వారు: 1,జెల్లారపు వెంకటప్పారావు, వయస్సు 44 సంవత్సరాలు2. ఎస్. హనుమనాయుడు, వయస్సు 61 సంవత్సరాలు3. పోల వెంకట రమణ 4.భూమి తిరుపతి 5.మునిపోని నాయుడు 6.గోర్లి హరినాథ 7. తిరుపతి సతీష్8.మనపాటి అంజనేయులు నిందితుల నుంచి వివిధ కంపెనీలకు చెందిన 7 మొబైల్ ఫోన్లు, వారి వద్ద ఉన్న రూ.10,100 నగదు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా పేకాట స్థావరం వద్ద రూ.5,000 టేబుల్ క్యాష్, 120 పేకముక్కలను పోలీసులు సీజ్ చేసి ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు చేపట్టాం అని పోలీసులు తెలిపారు

# తెలంగాణలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీ రూపొందించాలి: ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

హర్యానా రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలను తెలంగాణలోనూ అమలు చేయాలి

ఇండోర్, అవుట్‌డోర్ క్రీడలతో పాటు అథ్లెటిక్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి

ఖేలో ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (నిధులను వినియోగించుకోవాలి

మైసూర్ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో సమగ్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేయాలి

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్లేగ్రౌండ్, పీఈటీ ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉండాలి

శాసనమండలిలో క్రీడారంగంపై జరిగిన చర్చలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య



హైదరాబాద్: తెలంగాణలో క్రీడారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీని రూపొందించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శాసనమండలిలో క్రీడారంగంపై జరిగిన చర్చలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. హర్యానా రాష్ట్రంలో అమలవుతున్న క్రీడా విధానాలను అధ్యయనం చేసి, తెలంగాణ అవసరాలకు అనుగుణంగా మెరుగైన స్పోర్ట్స్ మోడ ల్‌ను రూపొందించాలని సూచించారు. ఇండోర్, అవుట్‌డోర్ క్రీడలతో పాటు అథ్లెటిక్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఖేలో ఇండి యా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభు త్వం అందిస్తున్న పథకాలు, నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవా లని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన స్థలాన్ని కేటాయిస్తే మై సూర్ తరహాలో ఆధునిక సమగ్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేసు కునే అవకాశం ఉందన్నారు.క్రీడా హాస్టళ్లలోని క్రీడాకారులకు వారి శారీరక అవసరాలకు అను గుణంగా నాణ్యమైన ప్రత్యేక డైట్ అందించాలని, జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులకు అందుబాటులో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ప్రోత్సాహకాలను పూర్తిస్థాయిలో అందేలా చర్య లు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్లేగ్రౌం డ్, పీఈటీ ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉండేలా నిబంధనలను కఠి నంగా అమలు చేయాలని ఎమ్మెల్సీ కోరారు. పీఈటీ ఖాళీ లను భర్తీ చేయడంతో పాటు జిల్లాల్లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశంలో క్రీడలకు ప్రాధాన్యత పెరుగుతోందని, అదే స్ఫూర్తితో తెలంగాణను కూడా క్రీడా శక్తిగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన బడ్జెట్, మౌలిక వసతులు, శిక్షణ సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కోరారు.

# చేవెళ్లలో ఫెడ్‌బ్యాంక్.. లోన్లు ఇక ఈజీ!

గోల్డ్ లోన్ శాఖ ప్రారంభం

ప్రజలకు ఆర్థిక చేయూత ఇవ్వాలి

మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్‌రెడ్డి





**చేవెళ్ల, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** ప్రజలకు ఆర్థిక సేవలు సులభంగా అందుబాటులోకి రావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. అత్యవసర సమయాల్లో సులభంగా రుణాలు పొందేలా బ్యాంకులు సేవలు అందించాలని సూచించారు. చేవెళ్లలో ఫెడ్‌బ్యాంక్ గోల్డ్ లోన్ 43వ శాఖను శనివారం మున్సిపల్ చైర్పర్సన్ సమత వెంకట్ రెడ్డి వైస్ చైర్మన్ రాము గౌడ్, జోనల్ మేనేజర్ దేవేందర్ వ్యాస్‌తో కలిసి ప్రారంభించారు. బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకునే వారికి గోల్డ్ లోన్ సేవలు ఉపయోగకరంగా ఉంటాయని సమత వెంకట్‌రెడ్డి తెలిపారు. స్థానికులు, వ్యాపారులు, చిన్న వ్యాపారులకు సులభంగా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను కోరారు. దేశవ్యాప్తంగా 767వ శాఖగా, తెలంగాణలో 43వ శాఖగా చేవెళ్ల బ్రాంచ్ ఏర్పాటైందని బ్యాంకు అధికారులు తెలిపారు. త్వరలో పరిగి, తాండూర్, షాద్‌నగర్, వికారాబాద్‌లోనూ శాఖలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డీఎన్ఎస్ స్వామి, ఏఆర్ఎం గంగా ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ బి.అరవింద్ రెడ్డి, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, టెక్కులపల్లి శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, బ్యాంకు సిబ్బంది అరుణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల కాంగ్రెస్‌కు కొత్త సారథులు

**3 మున్సిపాలిటీలు.. 5మండలాలకు కొత్త అధ్యక్షులు**

**పార్టీ బలోపేతమే లక్ష్యంగా.. పనిచేయాలి**

**నియామక పత్రాలు అందజేసిన చల్లా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య**



**చేవెళ్ల, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నూతన నాయకత్వాన్ని నియమించారు. మూడు మున్సిపాలిటీలు, ఐదు మండలాలకు ఇటీవల ఎంపికైన అధ్యక్షులకు శనివారం డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య నియామక పత్రాలను అందజేశారు. చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడిగా బి.శ్రీనివాస్‌గౌడ్, మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షుడిగా విక్రమ్‌రెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షుడిగా చంద్రమౌళి బాధ్యతలు చేపట్టారు. చేవెళ్ల మండల అధ్యక్షుడిగా గిరిధర్‌రెడ్డి, నవాబ్‌పేట్ మండల అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడిగా పెంటారెడ్డి, శంకర్‌పల్లి మండల అధ్యక్షుడిగా వెంకట్ రెడ్డిని నియమించారు.

**కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి**

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు తమ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాలు, వార్డుల స్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

పార్టీ బలోపేతానికి కృషి



చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని చెప్పారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాముగౌడ్, శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, రవీందర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్‌రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కౌకూర్‌లో ప్రజా విజయం.. ఎక్సైజ్ స్టేషన్ కేటాయింపు రద్దు



**అల్వాల్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** కౌకూర్ మోడల్ మార్కెట్ భవనానికి ఎక్సైజ్ శాఖ స్టేషన్ కోసం చేసిన కేటాయింపును రద్దు చేస్తూ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్-01 డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు లేఖ నం.193/ఐజ/ఖజ/వీవీజ/2026, తేదీ 07.09.2026 కాపీని మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ తన బృందంతో కలిసి మాజీ ఎమ్మెల్యే, ప్రజా నాయకులు మైనంపల్లి హనుమంత్ రావును మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.కౌకూర్ ప్రజల పక్షాన నిలిచి ఎక్సైజ్ స్టేషన్ కేటాయింపును రద్దు చేయించడంలో మైనంపల్లి హనుమంత్ రావు కీలకంగా చొరవ చూపారని తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు. ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ మంత్రి, మల్కాజిగిరి జోన్ జోనల్ కమిషనర్, కీసర డిప్యూటీ కమిషనర్, ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్‌లతో స్వయంగా మాట్లాడి, ప్రజా అవసరాల కోసం నిర్మించిన భవనాన్ని ప్రజా సేవలకే వినియోగించాలని ఆయన గట్టిగా కోరారని పేర్కొన్నారు. ఆయన నిరంతర కృషి, మద్దతుతోనే కేటాయింపు రద్దు సాధ్యమైందన్నారు.తాజా ఉత్తర్వుల ప్రకారం కౌకూర్ మోడల్ మార్కెట్ భవనం ఇకపై పల్లె దవాఖాన (బస్తీ దవాఖాన), ఎంఎంసీ వార్డు కార్యాలయం, ఇతర మున్సిపల్ కార్యాలయాలు, ప్రజా సేవలకు వినియోగంలోకి రానుంది. ఇది కౌకూర్ ప్రజలందరి విజయమని మల్లికార్జున్ పేర్కొన్నారు.ఈ ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ప్రతినిధులకు, అలాగే సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలిపి ఉద్యమంలో భాగమైన ప్రతి ఒక్కరికీ తుడిమెళ్ల మల్లికార్జున్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి మైనంపల్లి హనుమంత్ రావు ఆశీస్సులు, మార్గదర్శకత్వం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.మైనంపల్లి హనుమంత్ రావును కలిసిన వారిలో గోమరం అంజిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పంచాయతీల ఖాతాల్లోకే నిధులు!

**సర్కారు నిర్ణయంపై సర్పంచ్‌ల హర్షం**

**మంత్రి సీతక్కను సన్మానించిన జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షురాలు మాధవి రామ్‌రెడ్డి**

**చేవెళ్ల, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీల నిధులను నేరుగా వాటి బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకునేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రంగారెడ్డి జిల్లా సర్పంచ్‌ల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఫోరం అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాభవన్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను రంగారెడ్డి జిల్లా మహిళా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు తిప్పని మాధవి రామ్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018లోని సెక్షన్ 70, సబ్‌సెక్షన్ (3)కు సవరణ చేస్తూ.. గ్రామ పంచాయతీల నిధులను ట్రెజరీలో కాకుండా నేరుగా పంచాయతీల బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ సెప్టెంబర్ 10న అసెంబ్లీలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని సర్పంచ్‌ల సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ నిర్ణయంతో గ్రామ పంచాయతీలకు నిధుల వినియోగంలో మరింత వెసులుబాటు కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను సకాలంలో వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ఉపయోగకరమని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు రంగారెడ్డి జిల్లా సర్పంచ్‌ల సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# బోయిన్‌పల్లిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

పంప్‌హౌస్ వినియోగంలోకి.. కమ్యూనిటీ హాల్, జిమ్, కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ నిర్మించాలి

హెచ్ఎండీఏ అధికారులు, ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు జంపన ప్రతాప్ విజ్ఞప్తి





**బోయిన్‌పల్లి సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా జాతీయ రహదారి-44పై బోయిన్‌పల్లిలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నిర్మించిన 2.5 లక్షల గ్యాలన్ల సామర్థ్యం గల పంప్‌హౌస్ నిర్మాణం పూర్తై వినియోగంలోకి వచ్చిందని కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ తెలిపారు. పంప్‌హౌస్ ద్వారా బోర్డు వాటర్ వర్క్స్ అధికారులు తాగునీటి సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు.శనివారం జంపన ప్రతాప్ స్థానికులతో కలిసి నిర్మాణం పూర్తయిన పంప్‌హౌస్‌తో పాటు జీం2 పద్ధతిలో చేపడుతున్న రెడ్‌క్రాస్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 25 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ప్రాంతంలో జిమ్, రెజ్లింగ్ రూమ్, కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ నిర్మించాలని కోరారు. ఈ మేరకు సీఈఓ, డీఈఓతో పాటు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హెచ్ఎండీఏ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు లేఖలు రాశారని తెలిపారు.అధికారులు స్పందించి వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. అలాగే పంప్‌హౌస్ పక్కనే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను కూడా హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.రోడ్డు విస్తరణలో తొలగించాల్సి వస్తున్న మహనీయుల విగ్రహాలను గౌరవప్రదంగా మరోచోట ఏర్పాటు చేయాలని జంపన ప్రతాప్ కోరారు. అభివృద్ధి పనులతో పాటు స్థానికుల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కోరారు.కార్యక్రమంలో రాజు, వరప్రసాద్, కుమార్, ముకేశ్, శశి తదితరులు పాల్గొన్నారు.

# గంగాపుత్ర కాలనీలో సమస్యలపై శాంతి శ్రీనివాస్ రెడ్డి పరిశీలన



**అల్వాల్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** గంగాపుత్ర కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి శనివారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలనీలో నూతన డ్రైనేజీ లైన్ ఏర్పాటు, చెట్ల కొమ్మల తొలగింపు, సీసీ రోడ్ల నిర్మాణం తదితర సమస్యలను స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని శాంతి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అరుణ్, గిరి, సాజిద్, లింగారెడ్డి, మహేందర్, ప్రశాంత్, మహేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రుక్మిణి బాయి మృతికి ముద్దం నర్సింహ యాదవ్ సంతాపం

. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి





**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఫ్రెండ్స్ కాలనీ అధ్యక్షులు రాములు సతీమణి రుక్మిణి బాయి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రుక్మిణి బాయి భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను ఓదార్చారు. రుక్మిణి బాయి మృతి కుటుంబ సభ్యులకు, కాలనీవాసులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో చంద్రం, ముత్యాలు, మోహన్ రెడ్డి, నర్సింహ, వెంకట్, కృష్ణ, చంద్రయ్య, బాలరాజు, రాజ్ కుమారి, యాదగిరి తదితరులు, కాలనీవాసులు పాల్గొని రుక్మిణి బాయికి నివాళులు అర్పించారు.

# వీడియో విత్ మట్టి వినాయకుడు కార్యక్రమం

మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడంతో పాటు మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సెల్ఫీ వీడియో విత్ మట్టి వినాయకుడు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు.పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.సెప్టెంబర్ 14 నుంచి సెప్టెంబర్ 22, 2026 వరకు మట్టి వినాయకుడితో సెల్ఫీ వీడియో తీసి పంపించిన వారికి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26న లక్కీ డ్రా నిర్వహించనున్నారు.

లక్కీ డ్రా బహుమతులు

1వ బహుమతి -- ?35,000 నగదు

2వ బహుమతి -- ?20,000 నగదు

3వ బహుమతి -- ?15,000 నగదు

అదనంగా తదుపరి 10 మంది విజేతలకు ప్రెషర్ కుక్కర్లు బహుమతులుగా అందజేయనున్నారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే సందేశంతో ప్రతి ఒక్కరూ ఈ వినూత్న కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మిరియాల ప్రీతమ్ పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమం తెలంగాణ బిల్డింగ్ ఫెడరేషన్ సలహాదారుడు మిరియాల రాఘవరావు శ్రవణ్ పాల్గొన్నారు..

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

అలరించిన కూచిపూడి నృత్యం





**ఉప్పల్,సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి :** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారంభ్రమరీ కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు సునీత దివాకరుని గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం, బ్రహ్మాంజలి, పాహి పాహి, జతిస్వరం, మహా గణపతి, కొండలలో నెలకొన్న, ఆలోకయే రామాయణ శబ్దం, నమశ్శివాయతే, కృష్ణ ముకుంద, జనుత శబ్దం, పరులన్న మాట, రామ్ భజన మొదలైన అంశాలను వరేణ్య, కాంచనమాల, సిరి, నైమిశ, యుక్త, సమన్విత, వణ్మయి, జశ్విత, ఆధ్య, ఆధ్య, రుషిక లాస్య ప్రియా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ప్రమాదకరంగా ఉన్న ఎలక్ట్రిక్ వైర్ల సమస్య పరిష్కారం చేసిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పర్,సెప్టెంబర్ 12,ప్రజా జ్యోతి :** వినాయక చవితి వేడుకలను దృష్టిలో ఉంచుకుని, వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో వినాయక మండపాలకు ప్రమాదకరంగా ఎలక్ట్రిక్ మెయిన్ వైర్ల సమస్య ను కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి తీసుకెళ్లారు.సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన తక్షణమే స్పందించి, సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రమాదకరమైన ప్రదేశంలో వైర్లను సరిచేయించి, కొత్త కేబుల్ వైర్ వేయించారు. వినాయక చవితి వేడుకలు సురక్షితమైన వాతావరణంలో జరుపుకునేలా తక్షణ చర్యలు తీసుకున్న అరుణ్ పటేల్ కు కాలనీవాసులు, నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అఖిల్ గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

వైద్య సేవలు అందించిన ప్రముఖ వైద్యులు.. పాల్గొన్న ఆశా కార్యకర్తలు





**అల్వాల్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** ఓల్డ్ అల్వాల్‌లో గోట్టిముక్కుల అఖిల్ గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ రోహిత్ గౌడ్ నిర్వహణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ 9వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ శిబిరానికి అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన డాక్టర్ శ్రీకాంత్, ఎక్సెల్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ గోవర్ధన్ రావు, డాక్టర్ మీనా, అరోణోదయ ఆసుపత్రికి చెందిన డాక్టర్ మల్లేష్, డాక్టర్ అరుణ తదితర వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. అలాగే ఆశా కార్యకర్తలు సుజాత, సంతోషి, యాదమ్మ తమ సేవలను అందించారు.ఈ కార్యక్రమంలో జ్యోతి శ్రీనివాస్ గౌడ్, పద్మ, నర్సమ్మ, శారద, సులోచన, పెంటారెడ్డి, రవి ప్రసాద్, దానన్నగౌడ్, వంశీ, మల్లేష్, రాహుల్ గౌడ్, ప్రణయ్, యశ్వంత్, సాయిరాం, మణి, రాజేష్, నితీష్, హర్ష, శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. దీనికి హెడ్లైన్స్ కావాలి

# బీరప్ప గడ్డ డివిజన్లోని జాహిద్ నగర్ కాలనీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ మనందరి బాధ్యత బన్నాల





**ఉప్పల్,సెప్టెంబర్ 12,ప్రజా జ్యోతి :** బీరప్ప గడ్డ డివిజన్లోని జాహిద్ నగర్ కాలనీలో జహీద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు కాలనీ సభ్యులకు మట్టి వినాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని అన్నారు,పర్యావరణ పరిరక్షణ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణం కలుషితమయ్యే అవకాశం ఉంటుందనిమట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారు అయితామని, సంప్రదాయాన్ని కాపాడుతూ ప్రకృతిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు.ముఖ్యంగా యువత, మహిళలు, గణేష్ ఉత్సవ కమిటీలు, కాలనీ సంక్షేమ సంఘాలు పర్యావరణహిత గణేష్ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో జహీర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సునీల్ కుమార్ ఫరూక్ శ్రీకాంత్ రెడ్డి ,తిరుపతి రెడ్డి, నరేందర్ నాయక్,మీనేష్ ,శ్రీకాంత్ గౌడ్, ముజీబ్ మీరజ్, రాజ్ కుమార్ పద్మజ, ప్రసన్నలక్ష్మి, సంతోషిని గణేష్ ఉత్సవ నిర్వాహకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు , భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవానికి రూ.10 వేల విరాళం

బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 12,ప్రజా జ్యోతి:** ఉప్పల్ మండే మార్కెట్‌లో ఎల్లమ్మ తల్లికళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని ఆటో యూనియన్ అధ్యక్షులు యాదగిరిలి ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి వారి మిత్రబృందం గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవ కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా గుడి మధుసూదన్ రెడ్డి ఖర్చుల నిమిత్తం రూ.10,000/- విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందించడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుందాం.

# పూరి జగన్నాథ రూపంలో పేపర్ గణనాథుడు

. 15 ఏళ్లుగా పర్యావరణహిత విగ్రహాల తయారీ.. ఆర్టిస్ట్ క్రాంతి కుమార్‌కు ప్రశంసలు



**బోయిన్ పల్లి,సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి):** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా కళాకారుడు క్రాంతి కుమార్ పేపర్‌తో పూరి జగన్నాథ స్వామి, అయ్యప్ప స్వామి రూపాల్లో వినూత్న గణనాథులను రూపొందించారు. గత 15 ఏళ్లుగా పర్యావరణహిత విగ్రహాలను తయారు చేస్తున్న ఆయన ప్రతి ఏడాది ప్రత్యేక ఆకృతులతో ఆకట్టుకుంటున్నారు.పేపర్, కాటన్ బాక్స్, మైదాపిండి వంటి ప్రకృతికి అనుకూలమైన పదార్థాలతో తక్కువ ఖర్చుతో విగ్రహాలను తయారు చేస్తున్నట్లు క్రాంతి కుమార్ తెలిపారు. భక్తితో వినాయకుడిని పూజించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.పర్యావరణహిత విగ్రహాల తయారీని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం తమలాంటి కళాకారులకు సహకారం, అవకాశాలు కల్పించాలని కోరారు. ఆయన రూపొందించిన గణనాథులను చూసి స్థానికులు, భక్తులు అభినందించారు.

# బూత్ స్థాయి నుండి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

కొత్వాల్ గూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బొబ్బిలి శేఖర్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** బూత్ స్థాయి నుండి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు.
రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సిద్దంతికి చెందిన బొబ్బిలి శేఖర్ ముదిరాజ్ ను నియమిస్తూ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాలలో గడప గడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షుడు బొబ్బిలి శేఖర్ మాట్లాడుతూ కొత్వాల్ గూడ అధ్యక్షునిగా నన్ను నియమించినందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని అప్పగించిన బాధ్యతను గౌరవంగా సేకరిస్తూ, శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు అందరిని కలుపుకొని పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జిహెచ్ఎంసి ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రతి ఒక్కరిని సమయత్వం చేస్తూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

# మీ స్వార్థ రాజకీయాలతో సభా సమయాన్ని వృథా

అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్వ్యవహార శైలిలపై శనివారం జూబ్లీహిల్స్ లో బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి ఫైర్

వచ్చిన అవకాశాన్ని సద్వినియోగంచేసుకోక ప్రతిపక్ష బీఆరెస్, ఎక్కడ సమాధానం చేయాల్సి వస్తుందోనని కాంగ్రెస్ తప్పించుకున్నాయి

ఈ కుట్రలను ప్రజాక్షేత్రంలో బీజేపీ తరపున ఎండగడతాం కీర్తిరెడ్డి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** తెలంగాణ అసెంబ్లీ విలువైన సమయాన్ని తమ స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వృథా చేశాయని మండిపడ్డారు బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్ష బీఆర్ఎస్ తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదన్నారు. ఇదే సమయంలో ఎక్కడ సమాధానం చెప్పాల్సి వస్తుందోననే భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కీలక అంశాలపై చర్చకు దూరంగా వెళ్లిందని ఆరోపించారామె.కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందేదతెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందేనన్న కీర్తిరెడ్డి. ఒకరు అధికారంలో ఉండి ప్రజా సమస్యలను పట్టించుకోకపోతే.. మరొకరు ప్రతిపక్షంలో ఉండి ప్రజల తరపున ప్రశ్నించాల్సిన బాధ్యతను మరిచిపోయారని మండిపడ్డారు. ఈ రెండు పార్టీల చిల్లర రాజకీయాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.అని కీర్తిరెడ్డి ఎద్దేవా చేశారు.సమస్యలపై చర్చకు సమయం లేదా?
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయ్యాయంటూ సంబరాలు చేసుకోవడం కంటే, ఈ కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అంతేకాదు
రాష్ట్రంలోని జీవో నెం.97తో పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఎన్నికల హామీల అమలు, 22ఏ నిషేధిత భూముల జాబితా వంటి కీలక అంశాలపై సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమస్యలపై వేలాది మంది విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, భూముల యజమానులు తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమయంలో.. అసెంబ్లీ వేదికగా వాటిపై చర్చించకుండా రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలకే సమయం కేటాయించడం దుర దృష్టకరమన్నారు. ప్రజల సమస్యలపై మాట్లాడటానికి అసెంబ్లీలో సమయం లేదా? రాజకీయ డ్రామాలకు మాత్రం సమయం ఉందా? అని కీర్తిరెడ్డి ప్రశ్నించారు.
కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలను ఎండగడతా
అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న రాజకీయాలు ప్రజలకు ఉపయోగపడేవి కావని కీర్తిరెడ్డి అన్నారు.ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్ని రాజకీయ డ్రామాలు చేసినా ప్రజలు ఇక నమ్మే పరిస్థితిలో లేరు. అసెంబ్లీలో జరిగే ప్రతి పరిణామాన్ని ప్రజా క్షేత్రంలోకి తీసుకెళ్లి.. ఈ రెండు పార్టీల అసలు రాజకీయ స్వరూపాన్ని ప్రజలకు వివరిస్తాం అని ఆమె స్పష్టం చేశారు.

# నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్‌లో ప్రమాదం.

**.యువ కార్మికుడు మృతి అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబరు 12 (ప్రజాజ్యోతి):** నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్‌లో ప్రమాదం చోటుచేసుకుని ఓ యువ కార్మికుడు మృతిచెందాడు. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ సూపర్వైజర్స్ కాలనీలో శనివారం ఉదయం ఈ ఘటన జరిగింది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరసింహ తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దేవ్‌కట్ట ప్రాంతానికి చెందిన దీపక్ యాదవ్ (24) తన తల్లి బిందియాభాయ్ యాదవ్‌తో కలిసి నెల రోజుల క్రితం హైదరాబాద్‌కు వచ్చాడు. శివశ్రీ ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌లో కార్మికుడిగా పనిచేస్తూ అక్కడే నివాసముంటున్నాడు. శనివారం ఉదయం 10.20 గంటల సమయంలో ఐదో అంతస్తు కారిడార్‌లో ప్లాస్టరింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద ఉన్న కాంక్రీట్ పిల్లర్ స్లాబ్‌పై పడిపోయాడు. తీవ్ర గాయాలై ముక్కు, నోటి నుంచి రక్తస్రావం కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు.తోటి కార్మికులు 108కు సమాచారం అందించి ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు.అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది పరీక్షించగా అప్పటికే దీపక్ యాదవ్ మృతిచెందినట్లు నిర్ధారించారు.

**భద్రతా చర్యలు చేపట్టలేదని ఫిర్యాదు**

నిర్మాణ ప్రదేశంలో తగిన భద్రతా, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రమాదం జరిగిందని మృతుడి తల్లి ఫిర్యాదులో పేర్కొంది. శివశ్రీ ఇన్‌ఫ్రా యజమాని జానకిరామ్‌రెడ్డి, కాంట్రాక్టర్ చిన్నారావు, సైట్ సూపర్‌వైజర్ కోటేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరసింహ తెలిపారు. ఇన్‌స్పెక్టర్ శంకరయ్య పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగుతోందని ఆయన వివరించారు.



# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన ముద్దం నర్సింహా యాదవ్

. ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకోవాలి.. ఓటు హక్కును కాపాడుకోవాలి

**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి వార్డు కార్యాలయంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులను కలిసి ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించి, ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా భాగస్వాములు కావాలని కోరారు. ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు."ఓటు మన హక్కు.. మన భవిష్యత్తుకు బలం. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమ ఓటును కాపాడుకోవాలి" అని ముద్దం నర్సింహా యాదవ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# పేకాట స్థావరంపై ఉప్పల్ పోలీసుల దాడి

8 మంది అరెస్ట్.. పదిహేను వేలు నగదు,

7 మొబైల్ ఫోన్లు స్వాధీనం



**ఉప్పల్, సెప్టెంబర్ 12, ( ప్రజా జ్యోతి ):** ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాత రామంతాపూర్ ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై ఉప్పల్ పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.15,100 నగదు, 120 పేకముక్కలు, 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సెప్టెంబర్ 11, రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో పాత రామంతాపూర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఉప్పల్ పోలీస్‌స్టేషన్ అధికారులు, రామంతాపూర్ ఏరియా పెట్రోలింగ్ సిబ్బంది, మొబైల్–1 సిబ్బంది, బ్లూకోల్ట్స్ సిబ్బంది కలిసి సమాచారం అందిన ప్రాంతానికి చేరుకుని దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా జెల్లారపు వెంకటప్పారావుకు చెందిన ఇంట్లో కొందరు వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి నగదు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.
అదుపులోకి తీసుకున్న వారు:
జెల్లారపు వెంకటప్పారావు, వయస్సు 44 సంవత్సరాలు
ఎస్. హనుమనాయుడు, వయస్సు 61 సంవత్సరాలు
పోల వెంకట రమణ
భూమి తిరుపతి
మునిపోని నాయుడు
గోర్లి హరినాథ
తిరుపతి సతీష్
మనపాటి అంజనేయులు
నిందితుల వద్ద నుంచి వివిధ కంపెనీలకు చెందిన 7 మొబైల్ ఫోన్లు, రూ.10,100 నగదు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా పేకాట స్థావరం వద్ద ఉన్న రూ.5,000 టేబుల్ క్యాష్, 120 పేకముక్కలను పోలీసులు సీజ్ చేశారు.
ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఉప్పల్ పోలీసులు తెలిపారు.

# నేడు ఈ గ్రామాలలో విద్యుత్ కట్

**ధారూర్, సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి):** మండల పరిధిలోనీ నాగసముందర్ 33/11కేవీ సబ్ స్టేషన్ లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడునుందని మండల విద్యుత్ ట్రాన్స్కో ఏఈ వేణుగోపాల్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 33 కెవి లైన్ సి టి ఎస్ చేంజ్ కారణంగా ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యానం 1 గంట వరకు సబ్ స్టేషన్ పరిధిలోని గట్టేపల్లి, రుద్రారం, నాగసమందర్ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిపివేయనున్నామని అన్నారు. ముఖ్యంగా రైతులు, గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# పల్లెల్లో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ కానుకలు

గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వేడుకలు



**తాండూరు సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం సిరిగిరిపేట్ గ్రామంలో గర్భిణీ మహిళలకు కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీమంతల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం రోజు ఫౌండేషన్ నిర్వాహకురాలు కంజర్ల విజయలక్ష్మి గర్భిణి స్త్రీలను ఆప్యాయంగా పలకరిస్తూ గడప గడపకు తిరిగి తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల సూచనలు చేశారు. అదే క్రమంలో గర్భిణీ మహిళలకు కుటుంబ సభ్యులలో ఒక్కరిగా అండగా నిలిచి పుట్ట బోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో(పల్లెల్లో ) గర్భిణీ స్త్రీలుగా ఉన్న సమయంలో కూడా కూలి పనులు చేసుకుంటూ జీవనము కొనసాగించే మహిళలకు కనీసం విశ్రాంతి తీసుకునే వెసులుబాటు కల్పించేలా శ్రీమంతం కార్యక్రమాలు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి తల్లి ముఖంలో చిరునవ్వు చూడాలని
ప్రతి బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలన్నదే ఫౌండేషన్ లక్ష్యం అని పేర్కొన్నారు.
ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని కంజర్ల విజయలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాండు,బి, రమేష్,సంతోష్,ఎల్లేష్, ప్రవీణ్,అన్వర్, శ్రీధర్, రమేష్,నరేష్, రమేష్,నర్సింలు, శ్రీనివాస్,కే ,నరేష్, కరణ్ లు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# కొండ విజయ్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

### రక్తదాన శిబిరం ప్రారంభించి కొండ విజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):**హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదానం శిబిరంలో తాజా మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి శాలవతో సత్కరించి,కేక్ కట్ చేసి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేసి,రక్తదానం శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంస పత్రాలు అందచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని,కొండా విజయ్ సామాజిక బాధ్యత తో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు అని, సమాజ హితం ఆయన చేసే సేవలు అభినందనీయం అని పిఎసి చైర్మన్ గాంధీ కొనియాడారు.కొండా విజయ్ జన్మదినం ను పురస్కరించుకొని మెగా రక్తదానం శిబిరం మరియు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.రక్తదానం శిబిరంలో సుమారుగా 115 మంది రక్తదానం చేయడం గొప్ప విషయం అని,రక్తదానం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియచేస్తున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.అన్ని దానంల కన్నా రక్తదానం చాలా గొప్పది అని రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి, రక్తదానం చేయడం ద్వారా మనం సాటి మనిషి ప్రాణాలు కాపాడిన వారు అవుతారు అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రక్తదానం చేయాలని ,ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని, తలసేమియా,గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చు అని పిఎసి చైర్మన్ గాంధీ ల తెలియచేశారు.ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చన్నారు. రక్త దానంపై అపోహలు వీడాలనీ పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు ,అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలేవి..?

### పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి లేకుంటే విధుల బహిష్కరణ

### ప్రజా హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జి దోర్నాల మల్లేశం హెచ్చరిక



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ప్రజా హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జి దోర్నాల మల్లేశం హెచ్చరించారు. కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దోర్నాల మల్లేశం మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులతో నిరంతరం శ్రమ చేయించుకుంటూ, వారికి చెల్లించాల్సిన వేతనాలను మాత్రం నిలిపివేయడం సరికాదన్నారు. కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయకపోతే పారిశుద్ధ్య కార్మికులతో కలిసి విధులను బహిష్కరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్మికుల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వేతనాల చెల్లింపునకు చర్యలు తీసుకునేలా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.

# నోటీసుల పంపిణీ, విచారణల్లో పరిగి నియోజకవర్గం పురోగతి

### 73,487 నోటీసులకు 43,788 విచారణలు పూర్తి





**పరిగి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో భాగంగా పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఏఈఆర్‌వోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు విస్తృతంగా విచారణలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని 305 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 73,487 నోటీసులు రూపొందించగా, వాటిలో 69,010 నోటీసులు పంపిణీ అయ్యాయి. ఇప్పటివరకు 43,788 విచారణలు పూర్తయ్యాయి. మండలాల వారీగా ఏఈఆర్‌వోలు, తహసీల్దార్ల ఆధ్వర్యంలో విచారణలు కొనసాగుతున్నాయి. దోమ తహసీల్దార్, ఏఈఆర్‌వో రాజగోపాల్, మహమ్మదాబాద్ తహసీల్దార్, ఏఈఆర్‌వో విద్యాసాగర్ రెడ్డి, కుల్కచర్ల తహసీల్దార్, ఏఈఆర్‌వో పురుషోత్తం, చౌడాపూర్ తహసీల్దార్, ఏఈఆర్‌వో వెంకటేశ్వర్లు, పరిగి తహసీల్దార్ ఎం. వెంకటేశ్వరి, పరిగి ఏఈఆర్‌వో, డిప్యూటీ తహసీల్దార్ జి. విజయేందర్, పూడూరు తహసీల్దార్, ఏఈఆర్‌వో విజయ్‌కుమార్ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో నోటీసుల పంపిణీ, అభ్యంతరాల స్వీకరణ, విచారణల నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు.

అధికారుల నివేదికల ప్రకారం, నోటీసుల రూపొందింపు ప్రక్రియ పూర్తయి, మిగిలిన నోటీసుల పంపిణీతో పాటు పెండింగ్ విచారణలను కూడా వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, పోలింగ్ కేంద్రాల వారీగా శిబిరాలు కొనసాగుతున్నాయి. ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ....పరిగి టౌన్‌లో పోలింగ్ స్టేషన్ నెం.218, బర్కత్‌పల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెం.252లను సందర్శించిన అధికారులు ప్రత్యేక ప్రచార దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిగి తహసీల్దార్ వెంకటేశ్వరి, ఏఈఆర్ వో విజయేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా పరిగి టౌన్‌లోని పోలింగ్ స్టేషన్ నెం.218తో పాటు బర్కత్‌పల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెం.252ను పరిశీలించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్--2026) పురోగతిని సమీక్షించి, ఫారాలు స్వీకరణ, నమోదు ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాల పనితీరును పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక ప్రచార దినోత్సవాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# యువతతో ఆత్మీయంగా మెతుకు ఆనంద్..

### నవాబుపేటలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి సందడి



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** నవాబుపేట మండలంలో నిర్వహించిన ఓ ప్రైవేట్ ఫంక్షన్‌కు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌తో కలిసి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక యువతతో మెతుకు ఆనంద్ ఆత్మీయంగా మమేకమై వారితో కొద్దిసేపు మాట్లాడారు. యువత యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఆయన, వారి సమస్యలు, స్థానిక పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా యువతతో సరదాగా ముచ్చటిస్తూ ఆత్మీయ వాతావరణాన్ని నెలకొల్పారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మెతుకు ఆనంద్ కలిసి కార్యక్రమానికి హాజరు కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ ఉత్సాహం నెలకొంది.

# రాజీ మార్గమే సత్వర న్యాయానికి మార్గం.!

### జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం వికారాబాద్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు. జిల్లా పోలీస్ శాఖ తరఫున అదనపు ఎస్పీ రాజేష్ మీనా పాల్గొని, లోక్ అదాలత్ నిర్వహణకు పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందించారు. ఈ సందర్భంగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అంగీకారం, రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కటి వేదిక అని అధికారులు తెలిపారు. దీని ద్వారా కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి పి. ప్రదీప్ నాయక్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఏ. రాధిక, సీనియర్ సివిల్ జడ్జి ఎం. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. శాంతిలత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. వైష్ణవి, జిల్లా సంక్షేమ అధికారి కె. కాంతారావు, డీఎల్ఎస్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాక్రావేణి నదిలో అక్రమ ఇసుక రవాణా.



**యాలాల్ సెప్టెంబర్ 12ప్రజా జ్యోతి** కాక్రావేణి నదిలో అక్రమ ఇసుక రవాణా ఇష్టం వచ్చినట్లు సాగుతున్న అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారంటూ మండల యాలాల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం విశ్వనాథ్‌పూర్ గ్రామ శివారులోని కాక్రావేణి నదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. నదిలో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాక్రావేణి నది పరిధిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారుల కళ్లముందే ఇసుక తరలింపు జరుగుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. యాలాల్ మండలంలోని కొంతమంది ప్రముఖ నాయకులకు ముడుపులు చెల్లిస్తూ ఇసుక అక్రమ రవాణాకు సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాకు ఉపయోగిస్తున్న వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. కాక్రావేంద్ నది నుంచి ఇసుక అక్రమ రవాణాను వెంటనే అరికట్టాలని, సంబంధిత అధికారులు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించాలని రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డే రాములు డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

### పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి







**పరిగి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పూడూరు మాజీ జెడ్పీటీసీ మేఘామాల ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మహేష్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, తగిన జాగ్రత్తలు పాటిస్తూ వినాయక చవితి వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. పరిగి నియోజకవర్గ ప్రజలకు ముందస్తుగా శ్రీ సిద్ధి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# మట్టి వినాయకులను ప్రతిష్ఠిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం - టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):**పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి వారి నివాసంలో తమ్మన్నగారి ఉమా రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

తమ్మన్నగారి ఉమా రామ్మోహన్ రెడ్డి గారు,యువ నాయకులు, టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి గారు స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

మట్టి వినాయకుల వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు సంప్రదాయాలను పరిరక్షించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు పరశు రాం రెడ్డి, ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్రాములు, రామకృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ రాజ పుల్లారెడ్డి కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.